దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి: 3 | సంచిక : 233 | శనివారం 29. 8. 2026 | ఎడిటర్ వేముల అయోధ్య రాములు | పేజీలు 4 | వెల: 5.00

## సీఎంకు రాఖీ కట్టిన మంత్రి కొండా సురేఖ



**తొలి సమయం హైదరాబాద్**
రక్షా బంధన్ సందర్భంగా మంత్రులు కొండా సురేఖ, సీతక్క ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి రాఖీ కట్టారు. పరకాల వివాదం తర్వాత కొండా సురేఖ.. సీఎం నివాసానికి వెళ్లడం ఇదే తొలిసారి. సీఎంతో భేటీ అనంతరం కొండా సురేఖ మీడియాతో మాట్లాడకుండానే అక్కడి నుంచి వెళ్లి పోయారు. సీఎం రేవంత్‌రెడ్డికి బంగారు రాఖీ కట్టిన తర్వాత.. ఆమె నివాసంలో కొండా సురేఖ మీడియాతో మాట్లాడారు. "సీఎం రేవంత్‌రెడ్డికి మూడోసారి రాఖీ కట్టా. నేను అందరికీ సోదరినే. పండుగ వాతావరణంలో ఎలాంటి రాజకీయ వ్యాఖ్యలు చేయను. ముఖ్యమంత్రికి మహిళల అండ ఎప్పుడూ ఉంటుంది. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసే శక్తి ఆయనకు ఇవ్వాలని దేవుడిని కోరుకున్నా.

## బంగారం మైనింగ్‌లో హట్టి సింగరేణి జతకట్టాలి




- ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క
- కర్ణాటక ప్రభుత్వ రంగ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలు పరిశీలన
- రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటీ బంగారు గనులను సందర్శించిన భట్టి
- దేశ ఆర్థిక భద్రతలో బంగారానికి కీలక ప్రాధాన్యత ఉంది
- దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం

**తొలి సమయం హైదరాబాద్**
బంగారం మైనింగ్‌లో విశేష అనుభవం ఉన్న కర్ణాటక ప్రభుత్వ రంగ సంస్థ హట్టి గోల్డ్ మైన్స్‌తో సింగరేణి కలిసి పనిచేసేలా జాయింట్ వెంచర్ అవకాశాలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక--ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క సింగరేణి అధికారులను ఆదేశించారు. హట్టి సాంకేతిక అనుభవాన్ని, సింగరేణి ఖనిజ అన్వేషణ--తవ్వకాల నైపుణ్యాన్ని సమన్వయం చేస్తే దేశీయ బంగారం ఉత్పత్తికి మరింత ఊతమి స్తుందని పేర్కొన్నారు. రాయచూర్ జిల్లాలోని హట్టి, యూటీ బంగారు గనులను సందర్శించిన భట్టి విక్ర మార్క.. ఖనిజం తవ్వకం నుంచి శుద్ధ బంగారం త యారీ వరకు జరుగుతున్న ప్రక్రియలను పరిశీలిం చారు. బంగారం అన్వేషణ, తవ్వకం, ప్రాసెసింగ్, శు ద్ధి, ఆధునిక సాంకేతికత, నిపుణుల సేవలు, మానవ వనరుల శిక్షణ తదితర రంగాల్లో రెండు సంస్థలు కలిసి పనిచేసేలా కార్యాచరణ రూపొందించాలని సూచించారు. దేశ ఆర్థిక భద్రతలో బంగారానికి కీలక ప్రాధాన్యత ఉందని, దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించి దేశీయ ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉందని భట్టి విక్రమార్క తెలిపారు. హట్టి--సింగరేణి భాగస్వామ్యం ద్వారా బంగారం ఉత్పత్తి పెంపుతోపాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడం, ఉపాధి అవకాశాలు పెరగడం, దేశ ఆర్థికాభివృద్ధికి ప్రయోజనం చేకూరడం వంటి సాను కూల ఫలితాలు ఉంటాయని పేర్కొన్నారు.

## ఇంకో పాతికేళ్లు ఇలానే

- యధావిధిగా లోక్‌సభ నియోజక వర్గాలు
- ప్రస్తుత సీట్ల మేరకు 33శాతం మహిళా రిజర్వేషన్లు
- ప్రధాని మోడీకి కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే లేఖ
- తక్షణం అఖిలపక్షం ఏర్పాటు చేసి చర్చించాలని డిమాండ్



**తొలి సమయం హైదరాబాద్** లోక్‌సభ నియోజక వర్గాలను యధావిధిగా కొనసాగిస్తూ, మహిళా రిజర్వేషన్లను అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. అలాగే డిలిమిటేషన్‌పై వెంటనే అఖిలపక్షం ఏర్పాటు చేసి, రు ఏమనుకుంటున్నారో చర్చించాలని కూడా అన్నారు. నియోజకవర్గాల పునర్విభజనపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. ప్రస్తుత లోక్‌సభ స్థానాల సంఖ్య 543 మరో 25 ఏళ్లపాటు ఇలాగే ఉ ండాలని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో డీలిమిటేషన్‌కు సంబంధించిన సవరించిన బిల్లును మళ్లీ ప్రవేశపెట్టనున్నారనే వార్తల నేపథ్యంలో కాంగ్రెస్ అధ్యక్షుడు, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున ఖర్గే ప్రధాని నరేంద్ర మోదీకి లేఖ రాశారు. రాష్ట్రాల వారీగా ఉన్న లోక్‌సభ మిగతా 2లో..


## డ్యూటీలో తమ్ముడు.. బస్సు ఆపి రాఖీ కట్టిన అక్క



రాఖీ పండుగ గొప్పతనాన్ని చాటే అపురూప ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంటలో శుక్రవారం చోటుచే సుకుంది. విధి నిర్వహణలో ఉన్న తమ్ముడికి బస్సును ఆపి అక్క రాఖీ కట్టిన సంఘటన పలువురిని ఆకట్టుకుంది. వివరాల్లోకి వెళితే.. మెండ రాజు గోదావరిఖని డిపోలో డ్రైవర్‌గా విధులు నిర్వహి స్తున్నారు. రాఖీ పండుగ సందర్భంగా సెలవు దొరకకపోవడంతో శుక్రవారం కూడా డ్యూటీలో ఉన్నారు. అయితే తమ్ముడిపై ఉన్న ప్రేమతో రాఖీ కట్టాలని భావించిన ఆయన సోదరి తమ్మనవేణి స్వప్న.. గోదావరిఖని నుంచి హైదరాబాద్‌కు వస్తున్న బస్సును రేణికుంటలో ఆపించారు. అనంతరం విధుల్లో ఉన్న తమ్ముడు రాజుకు రాఖీ కట్టి, మిఠాయిలు తినిపించారు. తోబుట్టువుల మధ్య ఉన్న ఆప్యాయతను చూసిన ప్రయాణికులు ఆనందం వ్యక్తం చేస్తూ వారిని అభినందించారు.

## పెళ్లంటే పరస్పర గౌరవంతో బతికే బంధం


- భార్యపై భర్త ఆధిపత్యం చెలాయించడం కుదరదు
- పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య బానిస కాదు
- కర్నాటక హైకోర్టు సంచలన వ్యాఖ్యలు



**తొలి సమయం హైదరాబాద్** వివాహ బంధంలో భార్యపై భర్త ఆధిపత్యం చెలాయించకూడదని కర్ణాటక హైకోర్టు స్పష్టం చేసింది. పెళ్లి చేసుకున్నంత మాత్రాన భార్య ఇంటి పనులు చేయాలి, అత్తమామలను తప్పనిసరిగా చూసుకోవాలి. పుట్టింటికి వెళ్లాలంటే భర్త అనుమతి తీసుకోవాలనే నిబంధన ఏదీ లేదని పేర్కొంది. వివాహం అంటే పరస్పర గౌరవం, నమ్మకం, సమానత్వంతో కొనసాగాల్సిన బంధమని కోర్టు వ్యాఖ్యానించింది. జస్టిస్ చిల్లకూరు సుమలత ధర్మాసనం ఈ అంశంపై కీలక వ్యాఖ్యలు చేసింది. మహిళల వ్యక్తిగత స్వేచ్ఛ, ఆత్మగౌరవాన్ని కాపాడాల్సిన అవసరాన్ని మిగతా 2లో..

## బ్రహ్మపుత్రపై చైనా డ్యాం

- ప్రకృతి విలయానికి నాంది
- చైనా డ్యామ్‌తో భారత్‌కు ముప్పే
- నేపాల్ విలయంతో భారత్‌కు హెచ్చరిక



న్యూఢిల్లీ, (తెలంగాణ వాణి) నేపాల్ విలయం తర్వాత ఇప్పుడు భారత్‌కూ ఇలాంటి ముప్పే పొంచి ఉందన్న హెచ్చరికలు వస్తున్నాయి. అయితే అది చైనా వల్లనే అని తెలుస్తోంది. బ్రహ్మపుత్రపై చైనా నిర్మిస్తున్న భారీ డ్యామే. బీజింగ్‌తో మనకు నదీజల వివాద పరిష్కార ఒప్పందాలు, యంత్రాంగం లేవు. బ్రహ్మపుత్రలో ప్రవాహ హెచ్చుతగ్గులు. మిగతా 2లో..

## పండుగ పూట ఆర్టీసీ ప్రయాణికుల జేబులు గుల్ల

- టీఆర్ఎస్ చీఫ్ కవిత ఎక్స్ వేదికగా మండిపాటు
- జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సూపర్ లగ్జరీ ఛార్జీ రూ. 300 ఉండగా
- ఒకేసారి రూ.వంద పెంచేశారని ఆగ్రహం
- ప్రయాణికుల గురించి ప్రభుత్వం ఆలోచించాలి




**తొలి సమయం హైదరాబాద్**
రాఖీ పండుగ పూట ఆర్టీసీ ప్రయాణికుల జేబులు రేవంత్ రెడ్డి ప్రభుత్వం గుల్ల చేస్తోందని టీఆర్ఎస్ చీఫ్ కవిత ఎక్స్ వేదికగా మండిపడ్డారు. రాఖీ పండుగ రద్దీ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం బస్ ఛార్జీలు అమాంతం పెంచేసిందని పేర్కొన్నారు. సాధారణ రోజుల్లో జేబీఎస్ నుంచి కరీంనగర్‌కు సూపర్ లగ్జరీ ఛార్జీ రూ. 300 ఉండగా ఒకేసారి రూ.వంద పెంచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పండుగ వేళ బస్ ఛార్జీలను పెంచి ప్రయాణికులపై భారం మోపడం సరికాదని పేర్కొన్నారు. పండుగ రద్దీ పేరుతో ప్రయాణికుల జేబులు గుల్ల చేసే ప్రయత్నాలు మానుకోవాలని హితవుపలికారు. కవిత షేర్ చేసిన వీడియో ఓ ప్రయాణికులు టికెట్ ధరలు పెంచడంపై ఆవేదన వ్యక్తం చేశాడు. హైదరాబాద్ జేబీఎస్ నుండి తాను కరీంనగర్ వెళుతున్నానని చెప్పారు.

## అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు

- గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి
- క్యూర్ పరిధిలోని ఇందిరమ్మ ఇళ్లలో ఫ్లాట్లకు లాటరీ
- మొదటి దఫాలో 7,350 ఇందిరమ్మ ఇళ్లను అర్హులకు అందజేత
- కుత్బుల్లాపూర్, కంటోన్మెంట్, రాజేంద్రనగర్, నాంపల్లి నియోజకవర్గాల్లో లక్కీ డ్రా
- పేదల ఆత్మగౌరవానికి చిహ్నంగా రూ. వందల కోట్లు ధర పలికే భూముల్లోనూ ఇళ్లు
- మొదటివిడతలో కులం, మతం, పార్టీ చూడకుండా అర్హులందరికీ ఇళ్లు ఇచ్చాం
- మరో 10 రోజుల్లో రెండో విడత జాబితా విడుదల చేస్తాం
- 16 నియోజకవర్గాల్లో స్థలాలు సేకరించి టెండర్లు పూర్తి
- రెండు, మూడు రోజుల్లో టవర్ల నిర్మాణం ప్రారంభిస్తాం
- ఇళ్ల రిజిస్ట్రేషన్‌కు ఎలాంటి ఛార్జీలు వసూలు చేయట్లేదు
- పదేళ్ల తర్వాత ఇంటిని అమ్ముకునే హక్కు లబ్ధిదారులకు ఉండదు





## ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లకు మోదీ

- ఈ నెల 29 నుంచి సెప్టెంబరు 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిస్థాన్‌లలో మోదీ పర్యటన
- ఎస్‌సీవో సదస్సులో పాల్గొని, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో మోదీ
- ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్ష
- 2017 నుంచి భారత్ పూర్తిస్థాయి సభ్య దేశంగా ఉన్న ఈ శిఖరాగ్ర సదస్సు

## మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంప్ కార్యాలయంలో ఘనంగా రక్షా బంధన్ సంబరాలు..

- విలేకరులకు, కార్యకర్తలకు ఎలిమెంట్ వితరణ
- సురక్షితంగా ఇంటికి తిరిగి రావాలి, కుటుంబాల్లో ఆనందాలు వెల్లివిరియాలు
- మాజీ మంత్రి సత్యవతి రాథోడ్

**తొలి సమయం మహబూబాబాద్, ఆగష్టు28**
విలేకరులు నిరంతరం వార్తా సేకరణ కోసం నిరంతరం టూ వీలర్స్ పై ప్రయాణిస్తారని, కనుక ప్రతి ఒక్కరూ ఎలిమెంట్ ధరించి ప్రాణాలకు హాని కలుగకుండా భార్యా పిల్లలకు భరోసాతో కూడిన ప్రయాణంచేసి తిరిగి ఇంటికి చేరుకొని వారి కళ్ళల్లో ఆనందాలు వెల్లువయ్యాలని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ .. రక్షాబంధన్ కార్యక్రమంలో భాగంగా విలేకరులకు శుభాకాంక్షలు తెలిపారు మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ క్యాంపు కార్యాలయంలో జరిగిన రక్షాబంధన్ కార్యక్రమంలో విలేక రులకు రాఖీలు కట్టి శు భాకాంక్షలు శుభాకాంక్షలు తెలిపారు.
సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదంలో నా భర్త చనిపోయారనీ, ఆ విషాదం స్వీయ అనుభవం నాకు ఉన్నదని



అన్నారు ఇటీవల వర్ధమాన బిఆర్ఎస్ నాయకులు కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోయారన్నారు, అతను తలపై చిన్న గాయంతో కేవలం ఎలిమెంట్ ధరించక పోవడం మూలంగానే చనిపోయారని అన్నారు కనుక పార్టీ కార్యకర్తలకకు,విలేకరులకు, తిరిగి అలాంటి ప్రమాదాలు పునరావృత్తం కాకుండా నేను ఎలిమెంట్స్ వితరణ చేసే కార్యక్రమానికి స్వీకారం చుట్టడం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది అన్నారు. ప్రతి సంవత్సరం రాఖీ పౌర్ణమి ఈ సందర్భంగా ఎలిమెంట్స్ వితరణ చేస్తానని, అందరూ సద్వినియోగం



సురక్షితమైన ప్రయాణం చేయాలని, నిర్లక్ష్యం వహించి కుటుంబాల కన్నీరుకు కరణం కావొద్దని హితవు పలికారు జిల్లాలోని వివిధ మండలాల నుండి విలేకరులకు ఎలిమెంట్స్ ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్మన్ బిందు మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## తొర్రూరులో ఘనంగా ఏఎంసి చైర్మన్ కుమారుడి ధోతి వేడుక

**చిరంజీవిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి**



**తొలి సమయం - తొర్రూరు, ఆగస్టు 28**
తొర్రూరు పట్టణంలోని అన్నారం రోడ్డులోని బీఆర్ గార్డెన్ లో తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏఎంసి చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి కుమారుడి దోతి వేడుక ఘనంగా జరిగింది. ఈ వేడుకకు పాలకుర్తి శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై చిరంజీవిని ఆశీర్వదించారు. చిరంజీవి భవిష్యత్తు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తిరుపతి రెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించారు. కుటుంబ సభ్యులతో కలిసి వేడుకలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో కాడెద్దు, ఆవు మృతి

**రూ.1.50 లక్షల నష్టం.. ఆదుకోవాలని రైతు**



**తొలి సమయం మహబూబాబాద్/మరిపెడ, ఆగస్టు 28:**
విద్యుదాఘాతానికి గురై కాడెద్దు, ఆవు మృతి చెందిన విషాద ఘటన మరిపెడ మండలం సోమ్లా తండాలో శుక్రవారం చోటుచేసుకుంది. ఈ ఘటనలో రైతు భూక్యా చందూలాల్‌కు సుమారు రూ. 1.50 లక్షల నష్టం వాటిల్లింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం.. మేత కోసం కాడెద్దు, ఆవును వ్యవసాయ పొలానికి తీసుకెళ్లాడు. పొలంలోని ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఎల్‌టీ విద్యుత్ తీగ తెగిపడి ఉంది. మేత మేస్తున్న సమయంలో పశువులు ప్రమాదవశాత్తు తెగిపడిన విద్యుత్ తీగలను తాకడంతో ఒక్కసారిగా విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాయి. వ్యవసాయ పనులకు ఉపయోగపడే కాడెద్దుతో పాటు ఆవును కోల్పోవడంతో రైతు కన్నీరుమున్నీరయ్యాడు. పశువుల విలువ సుమారు రూ. 1.50 లక్షలు ఉంటుందని, వాటి మృతితో తీవ్రంగా నష్టపోయానని ఆవేదన వ్యక్తం చేశాడు. వ్యవసాయంపైనే ఆధారపడి జీవిస్తున్న తమ కుటుంబానికి ఈ ఘటన తీరని నష్టాన్ని మిగిల్చిందని వాపోయాడు. పొలాల వద్ద విద్యుత్ తీగలు తెగిపడిన విషయాన్ని అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలించి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరారు. విద్యుత్ శాఖ అధికారులు ఘటనను పరిశీలించి బాధిత రైతుకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బాధిత రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకుని తక్షణ ఆర్థిక సహాయం అందించాలని సోమ్లా తండా మాజీ సర్పంచ్ భూక్యా కృష్ణ నాయక్ కోరారు.

## వివాహ వేడుకలో పాల్గొన్న మల్లిబాబు యాదవ్.



**తొలి సమయం, కామేపల్లి; ఆగస్టు, 28:**
కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన బత్తుల రాంబాబు--ఉపేంద్ర దంపతుల కుమారుడు చి. నరసింహారావు, ఖమ్మం నగరానికి చెందిన మల్లెపువ్వు దుర్గాప్రసాద్--శివాని దంపతుల కుమార్తె చి.ల.సౌ. హరిణి వివాహం స్థానిక శ్రీనివాస కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. ఈ వివాహ కార్యక్రమానికి డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వధూవరులకు అక్షింతలు వేసి, వారు కలకాలం అన్యోన్య దాంపత్యంతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అక్కడికి చేరిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయాన్ని మల్లిబాబు యాదవ్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఇందిరమ్మ ఇళ్ల బిల్లులు చెల్లించేందుకు సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల విషయంలో జాప్యం చేస్తున్నప్పటికీ, లబ్ధిదారులకు న్యాయం చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అదేవిధంగా రెండో విడత ఇందిరమ్మ ఇళ్లను కూడా త్వరలో మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొమ్మినేపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉపసర్పంచ్ మేకల మల్లికార్జునరావు, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాటిబండ్ల ప్రసాద్, చల్ల రాజు, బత్తుల వీరబాబు, మొగిలి శ్రీను, చల్ల మల్లయ్య, మంజల సాంబయ్య, గుండ్ల ఏసోబు తదితరులతో పాటు వధూవరుల బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ నదీమ్

**తొలిసమయం, కొత్తగూడెం, ఆగస్టు 28 :**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐవైఎఫ్ నిర్మాణ మహాసభ బుధవారం కొత్తగూడెంలోని శేషగిరి భవన్‌లో నిర్వహించారు. ఈ మహాసభలో జిల్లా సహాయ కార్యదర్శిగా మొహమ్మద్ నదీమ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన మొహమ్మద్ నదీమ్‌కు ఏఐవైఎఫ్ నాయకులు, కార్యకర్తలు విప్లవ అభినందనలు తెలిపారు. యువత, నిరుద్యోగుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలను మరింత ఉధృతం చేయాలని నదీమ్ పిలుపునిచ్చారు

## పిఆర్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు మిర్యాల సతీష్ రెడ్డి ఎన్నిక

**ప్రధాన కార్యదర్శిగా చాగర్లమూడి శ్రీధర్ ఎన్నిక**
**మహబూబాబాద్ మహబూబాబాద్ ఆగస్టు 7:**



టిఆర్‌టియుటఎస్ జిల్లా సర్వసభ్య సమావేశం ఘనంగా నిర్వజరిగింది జిల్లా నలుమూలల నుంచి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, ప్రాథమిక సభ్యులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొని సమావేశాన్ని విజయవంతం చేశారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఉద్యోగుల సంక్షేమం, సంఘ బలోపేతం, ఉపాధ్యాయుల హక్కుల సాధన, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్సీ శ పింగిలి శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ప్రయోజనాలే ఈ సంఘం ప్రధాన లక్ష్యమని, ప్రాథమిక సభ్యుల మనోబలమే సంఘానికి అసలైన బలమని అన్నారు. ఓటు హక్కు ఉన్న ప్రతి పాఠశాలలో, ముఖ్యంగా గురుకులాల్లో పి ఆర్ టి యు ట ప్రాతినిధ్యం ఉండాలని అన్నారు గురుకుల ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వాన్ని పెంచుకోవాలని అన్నారు గురుకులాల పని సమయాల్లో మార్పు, ఈ హెచ్ ఎస్ సౌకర్యం సాధించడంలో పి ఆర్ టి యు టి ఎస్ కృషి చేసిందని, అన్ని రెసిడెన్షియల్ పాఠశాలల సమస్యల పరిష్కారం కోసం సంఘం పనిచేస్తుందని తెలిపారు. ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించేలా చట్టసవరణ కోసం తాను బాధ్యత తీసుకుంటానని ప్రకటించారు. అసాధ్యమనుకున్న అంశాలను సుసాధ్యం చేసిన ఘనత సంఘానిది అన్నారు పదవీ విరమణ



మిర్యాల సతీష్ రెడ్డి ( పిఆర్టియు జిల్లా అధ్యక్షులు

వయస్సును 61 సంవత్సరాలకు తీసుకురావడంలో సంఘం కీలక పాత్ర పోషించిందని గుర్తుచేశారు. రెండు దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న హెల్త్ స్కీమ్‌ను సాధించుకున్నామని, ఈ నెలలో పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు జరుగుతున్నాయని తెలిపారు. త్వరలో కాంగ్రెస్ ప్రభుత్వంతో చర్చించి సిపిఎస్ రద్దు, నూతన పిఆర్సీ ప్రకటన సాధించేందుకు కృషి చేస్తామని అన్నారు. 2003 డీఎస్సీ ఉపాధ్యాయుల ఓ పి ఎస్ సమస్యకు సెప్టెంబర్ 1లోపు పరిష్కార మార్గం వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. ఏకీకృత సర్వీస్ రూల్స్ తీసుకురావడానికి కృషి చేస్తున్నానని, తద్వారా అర్హులైన ఉపాధ్యాయులందరికీ పదోన్నతులు లభించేలా చర్యలు తీసుకుంటానని చెప్పారు. కేజీబీవీ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సంఘం అనేక ఉత్తర్వులు సాధించిందని, 29 రోజుల సమ్మె కాలానికి సంబంధించిన జీతాల సమస్యను కూడా పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 010 కింద జీతాలతో సహా అనేక ప్రయోజనాలను సంఘం సాధించిందని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు త్వరలో పదోన్నతులు వచ్చేలా కృషి చేస్తానని తెలిపారు. టెట్ సంవత్సరానికి రెండు సార్లు, అదనంగా రెండు ఇన్ సర్వీస్ లులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటానని, అవసరమైతే మాన్యువల్ విధానంలోనైనా టెట్ నిర్వహించి అందరూ అర్హత సాధించే వరకు అవకాశాలు కల్పించేలా కృషి చేస్తానని ప్రకటించారు. సెప్టెంబర్ 1న పెద్ద ఉద్యమ కార్యాచరణకు శ్రీకారం చుడతామని, అవసరమైతే అసెంబ్లీ ముట్టడి, ఆమరణ నిరాహార దీక్ష వంటి ప్రజాస్వామ్య పోరాట కార్యక్రమాలకు కూడా సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా ఎప్పటికీ ఉపాధ్యాయుల పక్షాన పనిచేస్తానని స్పష్టం చేశారు. సంగం కోసం ఎమ్మెల్సీ వంగ మహేందర్ రెడ్డి పెద్దలు మోహన్ రెడ్డి గారు కూడా అంకితభావంతో పనిచేస్తున్నారని తెలిపారు. జిల్లా నూతన నాయకత్వం ఏకగ్రీవ ఎన్నిక జరిగింది సమావేశంలో మిర్యాల సతీష్ రెడ్డి జిల్లా అధ్యక్షులుగా, చాగర్లముడి శ్రీధర్ గారిని జిల్లా ప్రధాన కార్యదర్శిగా మరోసారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా నాయకత్వం మాట్లాడారు తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ సంఘ ఐక్యతను మరింత బలోపేతం చేస్తామని, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేస్తామని, మహబూబాబాద్ జిల్లా శాఖను మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు

## వైభవంగా పద్మశాలీల సామూహిక జంధ్యాధారణ

- **కుమ్మరికుంట్లలో గాయత్రీ హోమం, రక్షాబంధన్ నిర్వహణ**
- **ఐక్యతతోనే పద్మశాలీల అభివృద్ధి: మిట్టకొల సత్యనారాయణ**

**తొలి సమయం - దంతాలపల్లి, ఆగస్టు 28;**
మండలంలోని కుమ్మరికుంట్ల గ్రామంలో మార్కండేయ పద్మశాలి సహకార సంఘం ఆధ్వర్యంలో పద్మశాలీల సామూహిక జంధ్యాధారణ కార్యక్రమం శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ముత్యాలమ్మ గుడి ఆవరణలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మిట్టకొల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘ సభ్యులు, కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. వేద పండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, గాయత్రీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం పద్మశాలి సామాజిక



సంప్రదాయాలను పాటిస్తూ సామూహికంగా జంధ్యాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. జంధ్యాధారణ అనంతరం రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి, పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా మిట్టకొల సత్యనారాయణ మాట్లాడుతూ పద్మశాలి సమాజంలోని ప్రతి ఒక్కరూ ఐక్యంగా ఉండి సామాజిక, ఆర్థిక, విద్యా రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలోని యువత విద్యకు ప్రాధాన్యతనిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ సంప్రదాయాలు, సంస్కృతిని కాపాడుకుంటూ భావితరాలకు అందించాలన్నారు. అర్హులైన వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం నాయకులు తేలిక మాణిక్యం, తేలిక ఉపేందర్, పాము వెంకన్న, పిండి పోల్ యాకన్న, కూరపాటి ఉపేందర్, కోట నరేష్, సింథం సోమయ్య, కూరపాటి ఉమేష్, బొమ్మ వెంకన్న, బొమ్మ సురేష్, పద్మశాలి కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టు సోదరులకు రాఖీ కట్టి.. హెల్మెట్లు అందజేత

**మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రత్యేక చొరవ.. రోడ్డు భద్రతపై అవగాహన**
**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 28:**
రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ మహబూబాబాద్‌లోని తన స్వగృహంలో జర్నలిస్టు సోదరులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. నిత్యం ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు వార్తల సేకరణ కోసం క్షేత్రస్థాయిలో తిరిగే జర్నలిస్టుల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలువురు జర్నలిస్టులకు హెల్మెట్లను చిరుకానుకగా అందజేశారు. అనంతరం జర్నలిస్టు మిత్రులకు అల్పాహార విందు ఏర్పాటు చేసి వారితో రాఖీ పండుగ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, అధికారులకు, రాజకీయ నాయకులకు వారధిగా ఉంటూ ప్రజా సమస్యలను సమాజం దృష్టికి తీసుకు వస్తున్నారని అన్నారు. వార్తల సేకరణలో భాగంగా జర్నలిస్టులు నిత్యం ద్విచక్ర వాహనాలపై క్షేత్రస్థాయిలో పర్యటిస్తుంటారని, వారి భద్రతను దృష్టిలో ఉంచుకుని తన వంతు బాధ్యతగా హెల్మెట్లను అందిస్తున్నట్లు తెలిపారు.

**హెల్మెట్ ప్రాణాలను కాపాడుతుంది**
మహబూబాబాద్ జిల్లా ఎస్పీ శబరీష్ ఐపీఎస్ జిల్లాను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దే లక్ష్యంతో రోడ్డు ప్రమాదాల నివారణపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనాలపై ప్రయాణించే సమయంలో తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రమాదం జరిగిన సమయంలో హెల్మెట్ తలకు రక్షణ కల్పించి ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందని తెలిపారు. రోడ్డు ప్రమాదాల కారణంగా కుటుంబాలు పెద్ద దిక్కును





కోల్పోయి ఆర్థికంగా, సామాజికంగా ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటించాలని ఆమె సూచించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సర్పంచ్ ఉప్పల సోమన్న ఘటనను ప్రస్తావిస్తూ, ఆయన హెల్మెట్ ధరించి ఉండి ఉంటే తలకు తీవ్ర గాయం కాకుండా ప్రాణాపాయం నుంచి బయటపడే అవకాశం ఉండేదని ఆవేదన వ్యక్తం చేశారు.

**ప్రమాదంలో భర్తను కోల్పోయా**
తమ కుటుంబంలోనూ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుందని, తన భర్త కూడా రోడ్డు ప్రమాదానికి గురై మృతి చెందారని సత్యవతి రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి విషాద ఘటనలు మరే కుటుంబంలోనూ జరగకూడదనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలని కోరారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణిస్తూ తమ ప్రాణాలతో పాటు కుటుంబాల భవిష్యత్తును కాపాడుకోవాలని సూచించారు. ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తూ వార్తలను సేకరించే జర్నలిస్టుల భద్రత తనకు ముఖ్యమని ఆమె అన్నారు. అందరికీ కాకపోయినా కొందరు జర్నలిస్టు మిత్రులకైనా తన వంతుగా ఈ చిన్న కానుక అందిస్తున్నానని తెలిపారు. జర్నలిస్టు సోదరులందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి క్షేమాన్ని ఆకాంక్షిస్తూ హెల్మెట్లు అందిస్తున్నట్లు సత్యవతి రాథోడ్ పేర్కొన్నారు. జర్నలిస్టుల భద్రతతో పాటు ప్రజల ప్రాణ రక్షణకు హెల్మెట్ వినియోగం ఎంతో కీలకమని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఆమె పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికై తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**తొలి సమయంమహబూబాబాద్/మరిపెడ ఆగస్టు 28**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలు గ్రామాల్లో అంతర్గత రోడ్లు సైడ్ డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని ప్రభుత్వ పాఠశాలలో బిల్డింగ్స్ పహారిగోడలు మంచినీరు టాయిలెట్స్ కంప్యూటర్ ల్యాబ్స్ కాలి పోస్టును భర్తీ చేయాలని డిమాండ్ చేస్తూ మరిపెడ తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపటనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య జిల్లా ఉపాధ్యక్షులు బాణాల రాజన్న సిఐటియు మండల నాయకులు గుండ గాని మధుసూదన్ రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు తాటికొండ అనంత చారి తెలియజేశారు ఆగస్టు 28న మరిపెడ మండలం చిల్లంచర్ల గ్రామంలో ప్రజా సమస్యలపై జరిగే ధర్నాకు కదిలి రావాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాలయాపన చేస్తున్నారని ఖాళీగా ఉన్న రెండు లక్షల ఉద్యోగాల ను వెంటనే భర్తీ చేయాలని ఎస్సీ ఎస్టీలకు అంబేద్కర్ అభయ హస్తం 12 లక్షలు ఇవ్వాలని పెన్షన్ పెంపు చేయాలని వంటగ్యాస్ 500 రూపాయలకు ఇవ్వాలని కల్పించాలని డిమాండ్ చేశారు ఈ ప్రచార కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో చిల్లంచర్ల గ్రామ కార్యదర్శి చెన్నబోయిన వెంకన్న, చిన్నబోయిన ఉపేందర్, ఆదిముల్ల ఉపేందర్, సూదుల సోమయ్య, మామునూరి రేణుక, సొంచు భాస్కర్, తూము మధు, తూము మీనా, చాలంకి కృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా రాఖీ పండుగ వేడుకలు.

**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 28:**



శ్రావణ పౌర్ణమిని పురస్కరించుకుని రాఖీ పండుగ వేడుకలను ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులు, పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ప్రేమానురాగాలకు ప్రతీకగా రాఖీలు కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇల్లందులో నిర్వహించిన రాఖీ వేడుకల్లో ఎమ్మెల్యే కోరం కనకయ్య సతీమణి లక్ష్మి పాల్గొని మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జానీ పాషాతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులకు రాఖీలు కట్టి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు తినిపించి సంతోషాన్ని పంచుకున్నారు. అలాగే పలువురు మహిళలు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. మారుతున్న ఆధునిక సమాజంలో అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్ల మధ్య ఉన్న ఆత్మీయత, అనురాగం, అనుబంధాలను గుర్తుచేసే రాఖీ పండుగను ప్రతి ఒక్కరూ ఆనందంగా జరుపుకోవాలని కోరారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇటువంటి పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు.

## అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక రాఖీ పండుగ.

**ఎమ్మెల్యే కోరం కనకయ్య.**





**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు, 28:**

ఇల్లందు, అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రాఖీ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు ఆయన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని ప్రతి అక్కా, చెల్లెమ్మకు, వారి కుటుంబ సభ్యులందరికీ రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అన్నాచెల్లెళ్ల మధ్య ఉన్న ప్రేమాభిమానాలు, ఆత్మీయత, అనుబంధం ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆకాంక్షించారు. రాఖీ పండుగ కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేయడంతో పాటు పరస్పర ప్రేమ, నమ్మకం, ఆప్యాయతలను చాటిచెప్పే పవిత్రమైన పర్వదినమని పేర్కొన్నారు. ప్రతి కుటుంబంలో ఆనందం, సుఖసంతోషాలు వెల్లివిరియాలని, అన్నాచెల్లెళ్ల బంధం ఎల్లప్పుడూ ప్రేమతో, ఆప్యాయతతో వర్ధిల్లాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## ఘనంగా పీఏసీఎస్ డైరెక్టర్ రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 28:**

కేసముద్రం మండలం పీఏసీఎస్ డైరెక్టర్ కోటిరెడ్డి రవీందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం టీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ శ్రీనాథ్ రెడ్డితో పాటు బి ఆర్ఎస్ నాయకులు సాయి,ప్రశాంత్ రెడ్డి, శోభన్, నేరళ్ల శ్రీనివాస్,గోపాల శ్రీనివాస్ రెడ్డి,సుంచు సూరయ్య,బుర్ర కుమార్ స్వామి,పట్ల వెంకన్న,చింతకుంట్ల రవి,లింగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సుదిమల్ల, గ్రామపంచాయతీలో ఘనంగా రాఖీ పండుగ వేడుకలు







**తొలి సమయం, ఇల్లందు;ఆగస్టు 28:**

ఇల్లందు మండలం సుదిమల్ల గ్రామపంచాయతీ పరిధిలో రాఖీ పండుగ వేడుకలను గ్రామపంచాయతీ వార్డు సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా గ్రామపంచాయతీ సర్పంచ్ కుంజ సుకనయ్య, ఉప సర్పంచ్ ఊకె లక్ష్మీనారాయణ గార్లకు ,వార్డు సభ్యు రాళ్లు రాఖీలు కట్టి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. రాఖీ పండుగ సందర్భంగా సర్పంచ్ కుంజ సుకనయ్య, ఊకె లక్ష్మీనారాయణకు వార్డు సభ్యులు రాఖీలు కట్టి, అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం సర్పంచ్‌తో కలిసి సమన్వ యంతో పనిచేస్తామని వార్డు సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 4వ వార్డు సభ్యురాలు ఊకే భద్రమ్మ, 5వ వార్డు సభ్యురాలు కోరం వాణి, 6వ వార్డు సభ్యురాలు కోరం సుజాత, 9వ వార్డు సభ్యురాలు కుంజ సుజాత, 10వ వార్డు సభ్యురాలు కుంజా రమాదేవి తదితరులు పాల్గొన్నారు. రాఖీ పండుగ వేడుకలతో గ్రామపంచాయతీ కార్యాలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా సర్పంచ్ కుంజ సుకనయ్య , ఉప సర్పంచ్ ఊకె లక్ష్మీనారాయణ వార్డు సభ్యులకు రాఖీ పండుగ శు భాకాంక్షలు తెలిపారు.

# వికలాంగుల హక్కుల సాధనకు పోరాటాలు ఉధృతం

- **వీహెచ్పీఎస్ 19వ ఆవిర్భావ దినోత్సవంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్**
- **పెన్షన్ రూ.6 వేలకు పెంచాలి.. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలనీ డిమాండ్**

**తొలి సమయం; కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 28:**

కేసముద్రం అంబేద్కర్ సెంటర్‌లో శుక్రవారం వికలాంగుల హక్కుల పోరాట సమితి (వీహెచ్పీఎస్) 19వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలేపాక శంకర్ సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వికలాంగులు సమాజంపై ఆధారపడే వ్యక్తులు కాదని,అన్ని రంగాల్లో సమాన అవకాశాలు, హక్కులు పొందాల్సిన పౌరులని అన్నారు. వికలాంగుల హక్కులు,ఆత్మగౌరవం,సంక్షేమం కోసం వీహెచ్పీఎస్ 19 ఏళ్లుగా నిరంతరం పోరాడుతోందన్నారు. ప్రస్తుతం అందుతున్న రూ. 4 వేల వికలాంగుల పింఛన్‌ను తక్షణమే రూ. 6



వేలకు పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు,జీవన వ్యయాలను దృష్టిలో ఉంచుకుని పింఛన్ పెంపు అత్యవసరమన్నారు. వికలాంగుల భవిష్యత్తుకు భరోసా కల్పించాలంటే విద్యా, ఉద్యోగ,రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. విద్యా రంగంలో సమాన అవకాశాలు కల్పించి ఉన్నత విద్యను ప్రోత్సహించాలని,ఉద్యోగాల్లో రిజర్వేషన్లను సమర్థవంతంగా అమలు చేయాలని కోరారు. రాజకీయ రంగంలోనూ వికలాంగులకు తగిన ప్రాతినిధ్యం కల్పించేలా ప్రత్యేక రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ పథకాల అమలులో వికలాంగులకు ఎదురవుతున్న ఇబ్బందులను తొలగించి,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వికలాంగుల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహిస్తే ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. హక్కుల సాధన కోసం వికలాంగులంతా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం వీహెచ్పీఎస్ మండల అధ్యక్షుడు చింతల రాములు ఆధ్వర్యంలో నిర్వహించగా ధరావత్ రంగయ్య, జాటో బాలియా,జాటోత్ సురేష్,సోమారపు సోమయ్య,ఎండీ. యాకూబ్ పాషా, పూస యాకయ్య పాల్గొన్నారు.

# నేను మీకు రక్ష... మీరంతా నాకు రక్ష..!

- **ఒంటరిని అనుకున్న సమ్మన్నకు కొండంత అండగా కేసముద్రం మండల అక్కా చెల్లెల్లు ..**
- **రక్తసంబంధం లేకున్నా.. రాఖీ బంధంతో తోబుట్టువులైన మానవత్వపు మనసులు**

**తొలి సమయం: కేసముద్రం/ (మహబూబాబాద్), ఆగస్టు 28:**

రాఖీ అంటే కేవలం ఒక దారం కాదు..అనురాగాలకు,ఆప్యాయతలకు ప్రతీక... రక్తసంబంధం లేకపోయినా మనసుమమత కలిస్తే బంధం పుడుతుందని చాటిచెప్పే పవిత్రమైన అనుబంధం...అలాంటి మానవీయతకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది కేసముద్రం మండలం.. మానుకోట జిల్లా ఆడబిడ్డల మంచి మనస్సులు...

అందరూ వుండి అనాథగా జీవిస్తున్న చిలువేరు సమ్మయ్యకు మండలంలోనే కాదు మానుకోట జిల్లా నలుమూలల నుండి మహిళలు అక్కాచెల్లెళ్లుగా మారారు. రక్షాబంధన్ సందర్భంగా ఆయన చేతికి రాఖీ కట్టి.. “నువ్వు ఒంటరివాడివి కాదు అన్న .. మేమంతా నీ తోబుట్టువులమే” అంటూ ఆత్మీయతను పంచుకున్నారు. సమాజంలో మనిషికి మనిషి తోడుగా నిలవాలనే గొప్ప సందేశాన్ని ఈ సంఘటన చాటిచెప్పింది.. రక్షాబంధన్ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు మహబూబాబాద్ జిల్లా వ్యాప్తంగా పలువురు మహిళా మణులు రాఖీ కట్టి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ అందరితో రాఖీ పండుగ జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని పలు విషయాలు పంచుకున్నారు...

**ఒంటరివి కాదు.. వందలాది అక్కాచెల్లెళ్ళం వున్నాం అన్న....**

జీవితంలో బంధువులు లేకపోవడం ఒక బాధ అయితే.. వున్నా బంధువులు ఒంటరిని చేస్తే ఆ బాధ ఎంత హృదయవిదారకంగా ఉంటుందో అనుభవించే వారికే తెలుస్తుంది అంటారు. తన చుట్టూ ఉండి పలకరించే మనసులు,కుటుంబం ఉండి కూడా లేకపోవడం కంటే పెద్ద వేదన మరోటి ఉండదేమో కదా... అలాంటి ఒంటరితనంలో ఉన్న సమ్మన్న కు కేసముద్రం, మానుకోట జిల్లా మహిళలు చూపిన ఆప్యాయత కొత్త జీవితాన్ని ఇచ్చినంత విలువైనది.. పవిత్రమైనది..

ప్రతి ఏడాది రక్షా బంధన్ రోజు చిలువేరు ఇల్లు కోలాహలమే ..! మండలం లోని మహిళలు తమ తోబుట్టువులకు ఎంత ప్రేమ ఆప్యాయాలతో కడుతారో అంతకంటే వెయ్యి రేట్ల భిమానం తో చిలువేరు ను ఆదరిస్తారు..అయన కూడా ప్రతి కుటుంబంలో పెద్ద కొడుకుగానే వ్యవహరిస్తాడు..సమ్మన్న కు కట్టే మహిళా రాఖీ



చేతిలో ప్రేమతో కూడిన జాలి..కరుణ ఉంది.. ఆత్మీయత ఉంది. అంతకుమించి “మనిషికి మనిషే అండ” అనే మానవీయ సందేశం ఉంది.

**రాఖీ కట్టిన చేతుల్లో కనిపించింది మానవత్వం..**

సోదరి తన సోదరుడి చేతికి రాఖీ కట్టడం వెనుక అతని క్షేమాన్ని కోరుకునే భావన ఉంటుంది. సోదరుడు తన సోదరికి రక్షణగా నిలవాలనే సంకల్పం ఉంటుంది. కానీ కేసముద్రంలో ఈ బంధం మరింత విశాలమైన అర్థాన్ని సంతరించుకుంది.

“నేను మీకు రక్షా.. మీరంతా నాకు రక్షా..” అన్న భావనతో పరస్పరం అండగా నిలిచిన చిలువేరు “రక్షాబంధన్ వేడుక “రక్షాబంధన్ అసలు స్ఫూర్తిని గుర్తుచేసింది.

రక్తసంబంధం లేని వ్యక్తిని కూడా కుటుంబ సభ్యుడిగా భావించి ప్రేమను పంచుకోవడం ద్వారా కేసముద్రం మహిళలు సమాజానికి ఒక గొప్ప సందేశాన్ని ఇచ్చారు. అదేవిధంగా వారి కి ఏ కష్టం వచ్చిన నేను అండగా ఉన్నాను అనే భరోసా వారికీ బలం చిలువేరు బలగమైంది .

**ఒక రాఖీ.. ఒక భరోసా.. ఒక కుటుంబం**

**సమ్మన్న చేతికి కట్టిన ప్రతి రాఖీ వెనుక ఒక మాట వినిపించింది---“ఇక నువ్వు ఒంటరివాడివి కాదు అని .”**

అది ఒక రాఖీ ఇచ్చే భరోసా.
అది ఒక అక్క ఇచ్చే ఆత్మీయత.
అది ఒక చెల్లి ఇచ్చే ప్రేమ.
అది ఒక సమాజం ఇచ్చే అండ.

ఆ క్షణాల్లో సమ్మన్న కళ్లలో కనిపించిన భావోద్వేగం.. రాఖీ పండుగకు ఉన్న అసలైన విలువను గుర్తుచేసింది..బంధాలు రక్తంతోనే ఏర్పడవు.. మనసులతోనూ ఏర్పడతాయి


నేటి ఉరుకుల పరుగుల జీవితంలో మనుషుల మధ్య దూరాలు పెరుగుతున్న వేళ.. కేసముద్రం మహిళలు చూపిన ఈ ఆప్యాయత ఒక ఆశాకిరణం. పుట్టుకతో వచ్చిన బంధాలే కాదు.. మనసుతో ఏర్పడే బంధాలు కూడా జీవితాంతం నిలుస్తాయని ఈ సంఘటన నిరూపించింది.

ఒక అనాథకు అక్కాచెల్లెళ్లుగా నిలిచిన మహిళలు..
ఒక రాఖీతో ఒక మనిషికి కుటుంబాన్ని అందించారు.
ఇదే రక్షాబంధన్ అసలైన సందేశం.

రక్షణ అంటే కేవలం కాపాడటం కాదు.. అవసరమైనప్పుడు పక్కన నిలబడటం.

బంధం అంటే కేవలం రక్తసంబంధం కాదు.. కష్టంలో తోడుగా ఉండే మనసు.

కేసముద్రం మహిళలు కట్టిన ఆ రాఖీలు.. సమ్మయ్య చేతికే కాదు.. మానవత్వం అనే మహాబంధానికి కట్టిన రాఖీలు. అనాథగా మిగిలిన ఓ మనిషికి.. వందలాది అక్కాచెల్లెళ్ల ప్రేమ దక్కింది. రాఖీ దారంతో మొదలైన ఈ బంధం.. మానవత్వంతో జీవితాంతం కొనసాగాలని కోరుకుందాం.





దిన పత్రిక
తొలి సమయం



## సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి

**తొలిసమయం, హైదరాబాద్, ఆగస్టు 28 :**

మహిళా సాధికారతకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి అన్నారు.రాఖీ పండుగను పురస్కరించుకుని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డిను కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కల్పనా చౌదరి మర్యాదపూర్వకంగా కలిసి రాఖీ కట్టి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధానికి రక్షాబంధన్ ప్రతీకగా నిలుస్తుందని కల్పనా చౌదరి పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డిని కలసి రాఖీ కట్టిన అనంతరం ఆమె మాట్లాడుతు మహిళలు అన్ని రంగాల్లో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని, మహిళల ఆర్థిక స్వావలంబన, భద్రత, ఉపాధి అవకాశాల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు వారికి మరింత బలాన్నిస్తున్నాయని అన్నారు.

## సీతారామాంజనేయ సన్నిధిలో జంధ్యాల సంబరం

### శ్రీ చైతన్య పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో వైభవంగా జంధ్యా ధారణ





**తొలి సమయం - దంతాలపల్లి, ఆగస్టు 28:**

స్థానిక మండల కేంద్రంలోని సీతారామాంజనేయ స్వామి ఆలయంలో శుక్రవారం శ్రీ చైతన్య పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సామూహిక జంధ్యాధారణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పద్మశాలి గ్రామ అధ్యక్షులు అంకం సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి పద్మశాలి కుల బాంధవులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఆలయ పూజారి వీరభద్రం ఆధ్వర్యంలో గాయత్రీ హోమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం పద్మశాలి సంప్రదాయాలను పాటిస్తూ సామూహిక జంధ్యాధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం కుల బాంధవులు ఒకరినొకరు అలాయ్ బలాయ్ చేసుకుని సోదర భావాన్ని చాటుకున్నారు. స్వామివారి నైవేద్యాన్ని ప్రసాదంగా స్వీకరించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్ హాజరుకాగా వారిని పద్మశాలీలు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పెండెం రమేష్, నాగుల ఉమేష్, కూరపాటి పద్మయ్య, దిగజార్ల సోమయ్య, వెలగం శ్రీకాంత్, పెండెం మహేష్, మాటేటి పూర్ణచందర్, జెల్ల శ్రీనివాస్, జెల్ల నరేందర్, నారాయణ వీరస్వామి, వీరబట్టిని శ్రీనివాస్, పొట్టబట్టిని శివాజీ, శ్రీరామ్ సోమన్న, మార్గం శ్రీనివాస్, రావిరాల మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## 30న ఉమ్మడి ఖమ్మం జిల్లా జూనియర్ ఆర్చరీ సెలెక్షన్స్ రూపకల్పన...

**తొలి సమయం డెస్క్ హైదరాబాద్ ఆగష్టు 28**

ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో జూనియర్ బాలబాలికల జిల్లా ఆర్చరీ సెలెక్షన్స్ ఈ నెల 30-08-2026 (ఆదివారం) ఉదయం 8:00 గంటలకు వైరా జూనియర్ కాలేజీ, వైరాలో నిర్వహించనున్నట్లు అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.

ఈ సెలెక్షన్స్‌లో ఇండియన్ రౌండ్, రికర్వ్, కాంపౌండ్ విభాగాల్లో పోటీలు నిర్వహించనున్నారు. 01-01-2006 లేదా ఆ తర్వాత జన్మించిన జూనియర్ బాలబాలికలు మాత్రమే పాల్గొనేందుకు అర్హులు. సెలెక్షన్స్‌కు హాజరయ్యే ప్రతి క్రీడాకారుడు చెల్లుబాటు అయ్యే **AAI ID** కార్డును తప్పనిసరిగా తీసుకురావాలి.

ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన అర్హత కలిగిన జూనియర్ ఆర్చరీ క్రీడాకారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, అధిక సంఖ్యలో సెలెక్షన్స్‌లో పాల్గొనాలని అసోసియేషన్ కోరింది.

## మోహన్ భగవత్ వెళ్లొచ్చు, రేవంత్ వెళ్లకూడదా?..

ఆర్‌ఎస్‌ఎస్ అధినేత మోహన్ భగవత్‌కు లేని ఆంక్షలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటనకు ఎందుకని సీపీఐ జాతీయ నేత కె. నారాయణ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు. సీఎం రేవంత్ రెడ్డి యూఎస్ పర్యటనకు విదేశాంగ శాఖ ( 'పొలిటికల్ క్లియరెన్స్' నిరాకరించడాన్ని ఆయన తీవ్రంగా తప్పుపడుతూ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అమెరికా మత స్వేచ్ఛ కమిషన్ వీసా రద్దు చేయాలని కోరినా, న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీ వ్యతిరేకించినా మోహన్ భగవత్ న్యూయార్క్ చేరుకోగలిగారని నారాయణ గుర్తుచేశారు. అయితే, రాష్ట్రానికి పెట్టుబడులు, విద్యా సంస్థల సాధన, తెలంగాణ అభివృద్ధి కోసం వెళ్లాలనుకున్న సీఎం రేవంత్ రెడ్డి పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరించడం ద్వంద్వ వైఖరి కాదా అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి పర్యటనలో న్యూయార్క్ మేయర్ జొహ్రాన్ మమ్దానీని కలిసే అవకాశం ఉందన్న కారణంతోనే ఈ అనుమతి నిరాకరించారా..? అని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన మేయర్‌ను ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి కలవడంలో అభ్యంతరం ఏమిటని, మమ్దానీ ఏమైనా నిషేధిత సంస్థకు చెందిన వ్యక్తా అని నిలదీశారు. ఆయనను కలవడం వల్ల దేశ ప్రయోజనాలకు ఎలాంటి విఘాతం కలుగుతుందో, మోడీ ప్రభుత్వానికి మమ్దానీని కలవడంపై ఎందుకు అంత భయమో కేంద్రం చెప్పాలన్నారు. సీఎం స్థాయికి 'కార్యక్రమం తగినది కాదు' అనే సాధారణ సమాధానం చెప్పడం కాకుండా, ఏ కార్యక్రమం ఎందుకు తగినది కాదో ప్రజలకు విదేశాంగ శాఖ స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ఎస్‌సీఓ సదస్సుకు ప్రధాని మోదీ



ప్రధాని నరేంద్ర మోదీ కీలక ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలకు సిద్ధమవుతున్నారు. ఆగస్టు 29 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉజ్బెకిస్థాన్, కిర్గిజిస్థాన్‌లో మోదీ పర్యటించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా కిర్గిజిస్థాన్ రాజధాని బిష్కెక్‌లో జరిగే 26వ షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీఓ) సదస్సు సందర్భంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధాని మోదీ ప్రత్యేకంగా సమావేశం కానున్నారు. ఈ భేటీలో ఇరు దేశాల మధ్య ఉన్న ద్వైపాక్షిక సంబంధాలను నేతలిద్దరూ సమగ్రంగా సమీక్షించనున్నారని విదేశాంగ శాఖ వెల్లడించింది. కిర్గిజ్ అధ్యక్షుడు సాదిర్ జాపరోవ్ ఆహ్వానం మేరకు ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 1 వరకు బిష్కెక్ నగరంలో ఎస్‌సీవో సదస్సుకు మోదీ హాజరవుతారు. చివరి రోజు ఆయన ప్లీనరీలో ప్రసంగిస్తారు. ఆరో 'వరల్డ్ నోమాడ్ గేమ్స్ ప్రారంభోత్సవ వేడుకల్లోనూ ఇతర ఎస్‌సీవో దేశాల నేతలతో కలిసి మోదీ పాల్గొంటారు. కిర్గిజ్‌స్థాన్ పర్యటనకు ముందు 29, 30 తేదీల్లో మోదీ ఉజ్బెకిస్థాన్‌లో పర్యటిస్తారు. పుతిన్?తో జరిగే భేటీలో భారత్?- రష్యా ద్వైపాక్షిక సంబంధాలపై విస్తృతంగా చర్చించే అవకాశం ఉంది. ఇరు దేశాల మధ్య సహకారం, పరస్పర ప్రయోజనాలు, ప్రాంతీయ, అంతర్జాతీయ అంశాలపై నేతలు సమీక్ష నిర్వహించినున్నట్లు విదేశాంగ శాఖ కార్యదర్శి సీబీ జార్జ్ తెలిపారు. అలాగే ఇతర దేశాల నేతలతోనూ మోదీ ద్వైపాక్షిక సమావేశాలు నిర్వహించే అవకాశం ఉందని అధికారులు చెప్పారు. ఆయా నేతల సమయానుకూలత, అందుబాటును బట్టి సమావేశాల షెడ్యూల్ ఖరారు చేయనున్నట్లు వెల్లడించారు.

**ముందుగా ఉజ్బెకిస్థాన్‌కు మోదీ**

కిర్గిజిస్థాన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఆగస్టు 29, 30 తేదీల్లో ఉజ్బెకిస్థాన్‌లో పర్యటించనున్నారు. ఆ దేశ అధ్యక్షుడు షవ్కత్ మిర్జియోయెవ్ ఆహ్వానం మేరకు తాష్కెంట్‌కు వెళ్లనున్నారు. ఇది ఉజ్బెకిస్థాన్‌లో మోదీకి నాలుగో పర్యటన కాగా, ద్వైపాక్షిక పర్యటనగా రెండోసారి వెళ్లడం. తాష్కెంట్‌లో మిర్జియోయెవ్‌తో మోదీ ప్రతినిధి స్థాయి చర్చలు నిర్వహించనున్నారు. భారత్-ఉజ్బెకిస్థాన్ వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడమే ఈ చర్చల ప్రధాన ఉద్దేశం. వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, డిజిటల్ కనెక్టివిటీ, ఇంధనం, విద్య, ప్రజల మధ్య సంబంధాలు వంటి అంశాలపై ఇరు నేతలు చర్చించనున్నారు.


**దాదాపు 100 కోట్ల డాలర్ల వాణిజ్యం, పెట్టుబడులు**

భారత్-ఉజ్బెకిస్థాన్ మధ్య ఆర్థిక సంబంధాలు క్రమంగా విస్తరిస్తున్నాయి. రెండు దేశాల మధ్య వాణిజ్యం, పెట్టుబడుల విలువ కలిపి దాదాపు 100 కోట్ల డాలర్లకు చేరినట్లు విదేశాంగ శాఖ తెలిపింది. కీలక ఖనిజాలు, ఔషధాలు, విద్య, సమాచార సాంకేతికత, ఆరోగ్య రంగాల్లో ఇరు దేశాలు సహకరిస్తున్నాయి. ఉజ్బెకిస్థాన్‌లో ప్రస్తుతం 16 వేలకు పైగా భారతీయ విద్యార్థులు చదువుతున్నారని అధికారులు తెలిపారు. అక్కడ నాలుగు భారతీయ విశ్వవిద్యాలయాల క్యాంపస్‌లు కూడా ఉన్నాయి. ఔషధాలు, ఆటోమొబైల్ విడిభాగాలు, వినోద పార్కులు, విద్య తదితర రంగాల్లో భారతీయ పెట్టుబడులు ఉన్నాయి.

**'వికసిత్ భారత్-2047'పై చర్చ**

మోదీ, మిర్జియోయెవ్ సమావేశంలో భారత్ ప్రతిపాదిస్తున్న 'వికసిత్ భారత్-2047', ఉజ్బెకిస్థాన్ అభివృద్ధి లక్ష్యం 'ఉజ్బెకిస్థాన్-2030' మధ్య సహకారానికి సంబంధించిన అంశాలపై కూడా చర్చించే అవకాశం ఉంది. వాణిజ్యం, పెట్టుబడులు, కీలక ఖనిజాలు, ఆరోగ్య రంగం, విద్య, అంతరిక్షం, సాంకేతికత, సంస్కృతి, వ్యాపార సంబంధాలు వంటి కొత్త రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంచుకోవడంపై ఇరు దేశాలు దృష్టి సారించనున్నాయి. తాష్కెంట్‌లో శాస్త్రి మెమోరియల్, తాష్కెంట్ స్టేట్ యూనివర్సిటీ ఆఫ్ ఓరియంటల్ స్టడీస్‌లోని మహాత్మా గాంధీ కేంద్రాన్ని సందర్శించనున్నారు. ఉజ్బెక్ అధ్యక్షుడు మోదీ గౌరవార్థం ఏర్పాటు చేసే విందులోనూ ప్రధాని పాల్గొంటారు. ఎస్‌సీఓలో ప్రస్తుతం 10 సభ్య దేశాలు ఉన్నాయి. ఉగ్రవాదం, వేర్పాటువాదం, తీవ్రవాదం వంటి సవాళ్లను ఎదుర్కోవడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యాల్లో ఒకటి. కాలక్రమేణా వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీ, సాంకేతికత తదితర రంగాలకు కూడా సహకారం విస్తరించింది.

# భారత అథ్లెట్ల నుంచి నేను ఎంతో స్ఫూర్తి పొందా



యువతను పాడుచేస్తున్న డ్రగ్స్ వ్యసనానికి వ్యతిరేకంగా పోరాడటంలో క్రీడలు ఒక అద్భుతమైన ఆయుధంగా పనిచేస్తాయని ప్రధాని నరేంద్ర మోదీ ఉద్ఘాటించారు. క్రీడలు జీవితాలను ఎలా మార్చగలవో చెప్పడానికి మన పారా అథ్లెట్లు ఒక ఉదాహరణ అని, వారి నుంచి తాను ఎంతో స్ఫూర్తి పొందానని అన్నారు. క్రీడల పట్ల తన దృక్పథం కేవలం పతకాలు సాధించడం మాత్రమే కాదని, దేశ నిర్మాణ ప్రక్రియలో వాటిని ఒక అంతర్భాగంగా మార్చడమేనని పేర్కొన్నారు. గురువారం నిర్వహించిన ఖేలో ఇండియా డైలాగ్?లో మోదీ వర్చువల్?గా పాల్గొని మాట్లాడారు. ఇందులో వివిధ ప్రాంతాల నుంచి వందలాది మంది క్రీడాకారులు, విద్యార్థులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

"ఒలింపిక్స్‌లో అనేక రకాల క్రీడలు ఉంటాయి. కానీ భారతీయ జట్లు వాటిలో కనీసం సగం విభాగాల్లో కూడా పాల్గొనడంలేదు. ఇదొక చేదు నిజం. ఎందుకంటే, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో మొత్తం 32 క్రీడా విభాగాలలో భారత్ కేవలం 16 విభాగాల్లో మాత్రమే పాల్గొంది. మొత్తం పతకాల సంఖ్యలో గణనీయమైన భాగానికి మనం పోటీనే పడటం లేదు. దశాబ్దాలుగా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ప్రపంచంలోని ఇతర దేశాలు క్రీడల్లో పతకాలు సాధిస్తుంటే, మనం కనీసం వాటిలో పాల్గొనడం కూడా లేదు. పతకాల సంఖ్యను పెంచుకోవాలంటే సంబంధిత క్రీడల్లో నైపుణ్యాన్ని పెంచుకోవాలి. ఇటీవల నిర్వహించిన కామన్వెల్త్ గేమ్స్ 2026లో భారత్?కు పతకాలు తెచ్చిపెట్టే బ్యాడ్మింటన్, హాకీ, క్రికెట్, రెజ్లింగ్ వంటివి లేకపోవడం ఈ సమస్య మరింత స్పష్టంగా కనిపించింది. మొత్తం 10 క్రీడలకు గాను ఆరు పారా-క్రీడా ఈవెంట్లలో మాత్రమే భారత్ పాల్గొంది. అయినప్పటికీ, 13 స్వర్ణాలు, 17 రజతాలు, తొమ్మిది కాంస్య పతకాలతో పాయింట్ల పట్టికలో భారత్? నాలుగో స్థానంలో నిలిచింది."

**'యువ ప్రతిభను గుర్తించాలి'**

ఆరోగ్యకరమైన సమాజానికి క్రీడా స్ఫూర్తి చాలా ముఖ్యమని, అయితే, మైదానంలోకి అడుగుపెట్టకుండా ఆ స్ఫూర్తిని అలవర్చుకోవడం చాలా కష్టమని మోదీ అన్నారు. విజేతలుగా ఎలా నిలవాలో నేర్పడమే కాకుండా, మంచి పోటీదారులుగా ఎలా ఎదగాలో క్రీడల నుంచి నేర్చుకోవచ్చునని ఆయన పేర్కొన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం ఇప్పటి నుంచే అథ్లెట్లను సిద్ధం చేయాలని మోదీ పిలుపునిచ్చారు. గతంలో నిర్వహించిన ఒలింపిక్స్ పోటీల్లో భారత్? నుంచి చాలా తక్కువ జట్లు పాల్గొన్నారని చెప్పారు. "2036 ఒలింపిక్స్ భారతదేశంలోనే జరగాలని మేం నిర్ణయించుకున్నాం. ఈ నేపథ్యంలో వివిధ క్రీడాంశాలపై భారత్? దృష్టి సారించాల్సిన అవకాశం ఉంది. 2036 ఒలింపిక్స్ సన్నద్ధతలో భాగంగా, ముఖ్యంగా ప్రస్తుతం ఐదు, 10 లేదా 15 ఏళ్ల వయస్సు ఉన్న యువ ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం ప్రతి గ్రామం, నగరం, పాఠశాలలో ప్రతిభాన్వేషణ కార్యక్రమాన్ని నిర్వహిస్తాం" అని మోదీ తెలిపారు.

**'వారికి ప్రభుత్వ మద్దతు ఉంటుంది'**

అయితే, క్రీడల్లో పాల్గొనేందుకు అభ్యర్థులకు అవసరమైన మద్దతును ప్రభుత్వం తప్పక అందిస్తుందని మోదీ హామీ ఇచ్చారు. 21వ శతాబ్దపు ఆధునిక క్రీడా వ్యవస్థను (ఎకోసిస్టమ్) రూపొందించడానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఆ దిశగా క్రీడా విశ్వవిద్యాలయాల నుంచి ఆధునిక శిక్షణా కేంద్రాల వరకు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. 80 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఎర్రకోట నుంచి తాను చేసిన ప్రసంగాన్ని మోదీ గుర్తుచేసుకున్నారు. ఆ ప్రసంగంలో భారతదేశ క్రీడా భవిష్యత్తుపై తన దార్శనికతను వివరించారు. దేశ క్రీడా బలాన్ని యువ శక్తితో మేళవించి, దానిని దేశ నిర్మాణానికి మళ్లించడమే ప్రధాన లక్ష్యమని మోదీ పేర్కొన్నారు.

# 400 మందితో భారత్‌కు జిన్‌పింగ్



**న్యూఢిల్లీ :** చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ వచ్చే నెల 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు భారత్‌కు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దాదాపు 400 మంది అధికారుల భారీ ప్రతినిధి బృందంతో ఆయన రానున్నట్లు సమాచారం. 2020 నాటి సరిహద్దు వివాదాల తర్వాత ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలను మెరుగుపరిచే దిశగా.. ఇది ఓ కీలక పరిణామంగా మారనుంది. అదే సమయంలో భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సరిహద్దు చర్చల నిమిత్తం బీజింగ్‌లో పర్యటించడం ప్రాధాన్యత సంతరించుకుంది.బ్రిక్స్ సదస్సు కోసం షీ జిన్‌పింగ్ వెంట దాదాపు 400 మంది సభ్యులతో కూడిన భారీ ప్రతినిధి బృందం భారత్‌కు రానున్నట్లు సమాచారం. 2019 నాటి పర్యటనతో పోలిస్తే ఈ సంఖ్య రెట్టింపు కావడం గమనార్హం. ప్రస్తుతం చైనా అధికారులు ఢిల్లీలో హోటళ్ల కేటాయింపులు, భద్రతా ప్రోటోకాల్‌లను ఆఖరి దశలో సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. సదస్సు కేవలం బ్రిక్స్ ఎజెండా కోసమే కాకుండా భారత్-చైనాల మధ్య ద్వైపాక్షిక సంబంధాల పునరుద్ధరణ సంకేతంగా నిలుస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.ఒకవైపు షీ జిన్‌పింగ్ రాకపై సన్నాహాలు జరుగుతుండగానే.. మరోవైపు భారత జాతీయ భద్రతా సలహాదారు అజీత్ డోభాల్ సోమవారం చైనా రాజధాని బీజింగ్‌కు చేరుకున్నారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం వెళ్లిన డోభాల్.. మంగళవారం జరిగే రెండు దేశాల ప్రత్యేక ప్రతినిధుల సమావేశంలో పాల్గొని సుదీర్ఘ సరిహద్దు వివాదాలపై చర్చించనున్నారు. ఈ పర్యటనలో భాగంగా చైనా విదేశాంగ మంత్రి, జాతీయ భద్రతా సలహాదారు వాంగ్ ఈ తో కూడా ఆయన ద్వైపాక్షిక సమావేశం కానున్నారుభారత్-చైనా మధ్య హిమాలయ ప్రాంతంలో 3,800 కిలో మీటర్ల మేర సరిహద్దు వివాదం కొనసాగుతోంది. 2020లో జరిగిన గల్వాన్ లోయ ఘర్షణల్లో 20 మంది భారత సైనికులు, నలుగురు చైనా సైనికులు ప్రాణాలు కోల్పోవడంతో ఇరు దేశాల మధ్య శాంతి వాతావరణం పూర్తిగా దెబ్బతింది. ఆ తర్వాత నాలుగేళ్ల మిలిటరీ సైనిక చర్చల ఫలితంగా 2024 అక్టోబర్ నాటికి ఒప్పందం కుదిరింది. అయితే జూలై చివర్లో సరిహద్దు వద్ద మళ్లీ సైనికులు ఎదురెదురుపడటంతో.. సరిహద్దుల్లో పూర్తి శాంతి పునరుద్ధరణే దౌత్య సంబంధాలకు ప్రాతిపదిక అని భారత్ ఇటీవల స్పష్టం చేసింది.అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న కఠినమైన వాణిజ్య విధానాల నేపథ్యంలో.. భారత్, చైనా రెండూ బ్రిక్స్ వేదికగా పరస్పర సహకారాన్ని పెంచుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. షీ జిన్‌పింగ్ చివరి పర్యటన నిర్ణయం ఇంకా పూర్తిగా ఖరారు కావాల్సి ఉన్నప్పటికీ.. బీజింగ్ మాత్రం భారత్ నిర్వహిస్తున్న ఈ సదస్సుకు పూర్తి మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించింది.

PUBLICATIONS AND PRINTERING BY VEMULA AYODHYA RAMULU, H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506101, TELTEL NO 12283, PHONE NUMBER 9000689544...